క్లుప్తంగా

లీకేజీకి మరమ్మతు



కొత్త పైపు ఏర్పాటు చేసిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

పెద్దేముల్: 'వృథాగా తాగు నీరు'అనే శీర్షికతో గురువారం సాక్షి జిల్లా ఎడిషన్‌లో వచ్చిన వార్తకు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులు స్పందించారు. పెద్దేముల్ మండల గోట్లపల్లి గ్రామపంచాయతీల్లో తాగునీటి బోరు వద్ద పైపులైన్ పగిలి నీరు వృథాపోతున్న విషయం సాక్షిలో ప్రచురించడంతో అధికారులు స్పందించారు. బోరు వద్ద లీకేజీ అవుతున్న పైపును తీసి కొత్త పైపును ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి రాజు సెలవులో ఉండటం వల్ల కాస్త ఆలస్యం అయిందని, గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రాజు తెలిపారు.

శిథిలావస్థలో నీటి పారుదలశాఖ భవనం



ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

పెద్దేముల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న కోటపల్లి ప్రాజెక్టు నీటి పారుదల శాఖ భవనం శిథిలావస్థకు చేరింది. వెంటనే తొలగించాలంటూ గురువారం కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ నర్సింలకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. కళాశాల ఆవరణలో శిథిలావస్థకు చేరిన భవనాలు ఉండటంతో విషపురుగులు చేరి ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని విద్యార్థులు తెలియజేశారు.

మెదడువాపు వ్యాధి నివారణకు చర్యలు



మాట్లాడుతున్న వాజుద్దీన్

కుల్కచర్ల: మెదడువాపు వ్యాధి నివారణకు 20 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి వాజుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉపాధ్యాయులకు మెదడువాపు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 25వ తేదీ నుంచి ఆగస్టు 15 వరకు మెదడువాపు వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికీ జేఈ వ్యాక్సిన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ హబీబ్ అహ్మద్, వైద్య అధికారులు మాధురి, ప్రశాంతి, వైద్య సిబ్బంది యాదమ్మ, విజయలక్ష్మి, మనీష్ కుమార్ పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఆశలు, సీఐటీయూ నేతలు

తాండూరు టౌన్: తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ తాండూరు డివిజన్ ఆశవర్కర్లు, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని విన్నవించారు. ఫిక్స్‌డ్ వేతనం కింద రూ.18 వేలను చెల్లించాలన్నారు. ఎన్నికల సమయంలో ఆశల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కావునా ఎమ్మెల్యే స్పందించి తమ సమస్యలను సీఎంకు తెలియజేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఆశవర్కర్లు సుజాత, లక్ష్మి, శ్రీదేవి, రాజమణి, రమాదేవి, కాంచన, శశికళ, సరిత, అరుణ, పాల్గొన్నారు.



ధారూరు: సీఎం, స్పీకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



తాండూరు: అంబేద్కర్ చౌక్‌లో .. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

రుణమాఫీపై.. హర్షం

ప్రభుత్వం ఎన్నికల్లో సమయంలోఇచ్చిన హామీ ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీలో భాగంగా గురువారం రూ.లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై జిల్లాలోని ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు.



మర్పల్లిలో..



కొడంగల్ : సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అభిమానులు



కుల్కచర్ల: పుట్టపహాడ్ గ్రామంలో



పెద్దేముల్ మండలం బుద్దారంలో..



దౌల్తాబాద్: బాలంపేటలో..



కొడంగల్ రూరల్‌లో..



పెద్దేముల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



బంట్వారం: సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు, నాయకులు



పూడూరు: మన్నెగూడలో.. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



యాలాల: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు



దుద్యాల్ మండలం ఆలేడ్ గ్రామంలో



వికారాబాద్‌లో..



నవాబుపేటలో ..

హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి



ధారూరు: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ముందుగా రూ.లక్ష మాఫీ చేసిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పటోళ్ల రఘువీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాల తర్వాత విడతల వారీగా ఖాతాల్లో జమ చేసిన డబ్బులు వడ్డీలకే సరిపోయాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని సీఎం రేవంత్‌రెడ్డి యావత్ సమాజానికి తెలియజేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం, స్పీకర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులకు పోలీసుల విజ్ఞప్తి

దౌల్తాబాద్: ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ డబ్బులను గురువారం నుంచి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. కావునా, రైతులు ఫోన్‌లో వచ్చే లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు కాజేయడానికి సైబర్ నేరగాళ్లు ఫేక్ మెసేజ్‌లు, ఏపీకే మెసేజ్‌లు పంపిస్తుంటారని వాటిని ఓపెన్ చేయవద్దని, అలాగే ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే 1930కి ఫోన్ చేయాలని తెలిపారు.

బీటీ రోడ్డున్నా.. ఆర్టీసీ బస్సు లేదు..

బొంరాస్‌పేట: మా గ్రామానికి బీటీరోడ్డు ఉన్నా.. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని ఎన్కేపల్లి గ్రామస్తులు కడా అధికారికి గురువారం విన్నవించుకున్నారు. నియోజకవర్గ కేంద్రం నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఎన్కేపల్లి ఉంటుంది. ప్రతిరోజు గ్రామం నుంచి 50మంది విద్యార్థులు కొడంగల్‌కు చదువుల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే, రైతులు, పనుల నిమిత్తం ప్రజలు రాకపోకలు ప్రయాణాలు సాగిస్తుంటారు. బస్సు సౌకర్యం లేక ఇబ్బందుల ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఉదయం, సాయంత్రం గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇందులో గ్రామ యువజన సంఘం నాయకులు శేఖర్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ధారూరు: అనారోగ్యంతో మృతి చెందిన తానెం ప్రకాశ్ కుటుంబానికి గురువారం కాంగ్రెస్ నాయకులు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పంపించిన రూ. 5 వేలు నగదును మృతుడి తండ్రి అనంతయ్యకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్, మమ్మద్ బాబాఖాన్, బుజ్జయ్యగౌడ్, మల్లికార్జున్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అందరికీ రుణమాఫీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య



విలేకరులతో మాట్లాతున్న సీపీఎం నాయకులు

పరిగి: జీఓ 567ను సవరించి రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య కోరారు. గురువారం ఆయన విలేకులతో మాట్లాడుతూ.. కుటుంబంలో ఒకే వ్యక్తికి రుణమాఫీ వర్తింపజేయడం వల్ల, కుటుంబం నుంచి విడిపోయిన వారు చాలా మంది నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికీ వారికి ఒకే రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రుణం తీసుకుని పంటలు వేసిన వారు రాష్ట్రం మొత్తంలో 12లక్షల మందికి కొత్త పాసుపుస్తకాలు లేవని వారికి కొత్త జీఓ వర్తించదన్నారు. వ్యవసాయం కోసం రుణం తీసుకున్న స్వయం సహాయక బృందాలు, రైతు మిత్ర గ్రూప్ కౌలుదారులు తీసుకున్న రుణాలకు మాఫీ వర్తించదని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వాస్తవానికి వీరిలో ఎక్కువ మంది నిరుపేద దళిత, వెనుకబడిన వర్గాల వారు రుణాలు తీసుకుంటారని తెలిపారు. రీ షెడ్యూల్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని వాపోయారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్తయ్య, రఘురాం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

మున్సిపల్ చైర్మన్ ముకుందఅశోక్‌కుమార్

పరిగి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని డెంగి వ్యాధిని నిర్మూలిద్దామని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ డెంగి దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో డెంగిపై ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దోమల నివారణపై చర్యలు తీసుకుంటామన్నారు. దోమలు, కీటకాలు, లార్వా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి నిర్మూలించవచ్చన్నారు. దోమల నివారణకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిత్యం పిచికారీలు, మందులు చల్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ ద్వారా దోమలను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు మునీర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దోమ నివారణకు ఆయిల్ బాల్స్ వేస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులు



నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

భక్తిశ్రద్ధలతో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ



సామూహిక హోమం

బొంరాస్‌పేట: మండల పరిధిలోని రేగడిమైలారంలో పోచమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన, బోనాల పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటిరోజు అమ్మవారి విగ్రహ ఊరేగింపు, జలాభిషేకం చేశారు. రెండో రోజు గురువారం ఉదయం ప్రమిదల ఊరేగింపు, నవగ్రహాల పూజ, దంపతుల సామూహిక హోమం, అమ్మవారి ధాన్యాభిషేకం చేశారు. అనంతరం భక్తులు అన్నదానం కార్యక్రమాలు చేశారు. శుక్రవారం తెల్లవారు జామున హోమం, ఉదయం జల్దీ నిర్వహించి, మధ్యాహ్నం బోనాల ఊరేగింపు, ప్రత్యేక పూజలు ఉంటాయని నిర్వహకులు తెలిపారు.

డీజీపీని కలిసిన భాస్కర్‌గుప్తా



డీజీపీని సన్మానించిన భాస్కర్‌గుప్తా

పరిగి: తెలంగాణ డీజీపీ జితేందర్‌ను పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్‌గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతో నగరంలోని డీజీపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

తాండూరు రూరల్: బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్ఐ కృష్ణ అన్నారు. గురువారం ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా గౌతపూర్ ,చెంగోల్ ,మల్కాపూర్ ,అల్లాపూర్ గ్రామ శివారులోని పాలిషింగ్ యూనిట్‌ల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చదువుకోవాలని అసక్తి ఉంటే బాలకార్మికుల హోంకు తరలించి చదివిస్తామని చెప్పారు. గౌతపూర్ శివారులోని వెల్డింగ్ షాపులో పని చేస్తున్న ఓ బాలకార్మికుడితో పాటు బసవేశ్వరనగర్‌లో ఓ పాలిషింగ్ యూని ట్‌లో మరో బాలకార్మికుడిని గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లిగల్ ఆఫీసర్ నరేష్‌కుమార్, కానిస్టేబుళ్లు బస్వరాజ్, బాల్‌రాజ్‌గౌడ్, అనిత, శేఖర్, 1098 సిబ్బంది చంద్రప్పలు ఉన్నారు.



పాలిషింగ్ యూనిట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ టీం సభ్యులు

ఉపాధ్యాయులకు బదిలీలు సహజం

హెచ్‌ఎం పద్మజ

పెద్దేముల్: ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అన్నా రు. గురువారం మండల గోట్లపల్లి ప్రాథమిక పాఠశాలల్లో హెచ్‌ఎం రాజశేఖర్, గోబ్రానాయర్, రాజేశ్‌లు బదిలీపై వెళ్లారు. విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు హెచ్‌ఎం పద్మజ, రమణరావులకు గ్రామస్తులు, విద్యార్థులు స్వాగతం పలికి, శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పద్మమ్మ, మాజీ ఉపసర్పంచ్ హన్మంతు, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటప్ప, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శారద, గ్రామ పెద్దలు మల్లప్ప, చంద్రశేఖర్, బాలాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తాండూరు రూరల్: మండల పరిధిలోని చిట్టిఘనాపూర్ ప్రాథమిక పాఠశాల్లో పని చేసిన హెచ్‌ఎం కిష్టప్ప, ఉపాధ్యాయులు భానుప్రసాద్, బాల్‌రాజులు బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులను గురువారం గ్రామస్తులు శాలువ పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిరెడ్డి, మాజీ సర్పంచు మంజురాణి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రాములు, రవిపటేల్, శివప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, బసిరెడ్డిలు ఉన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు